నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి



కర్నూలు కలెక్టరేట్, నవంబర్ 13 (తెలుగుప్రభ): జిల్లాలో మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కో – ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పరోక్ష ఎన్నికల నిర్వహణ అంశం పై శుక్రవారం కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 19 వ తేదీన మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కో – ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియకు ఆయా మండలాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించాలని, మధ్యాహ్నం 12 గంటలలోపు అర్హత కలిగిన నామినేషన్లను ప్రకటించడంతో పాటు, మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కో – ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నామినేషన్లను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు. ప్రతి నామినేషన్‌కు ఒక ప్రతిపాదకుడు, మరొక బలపరిచే సభ్యుడు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఒకే ఒక్క నామినేషన్ దాఖలైతే సంబంధిత అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు ఉంటే నిబంధనల ప్రకారం చేతులెత్తే విధానం ద్వారా ఎక్కువ మంది మద్దతు పొందిన అభ్యర్థిని ఎన్నికైనట్లు ప్రకటించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మండల పరిషత్ సమావేశం ప్రారంభించి, ముందుగా ప్రత్యక్షంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రమాణ స్వీకార పత్రాలను ఇప్పటికే మండలాలకు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అర్హత కలిగిన ఎమ్మెల్సీలకు సమావేశ నోటీసులు అందజేయాలన్నారు. అయితే ఓటు హక్కు ప్రత్యక్షంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులకు మాత్రమే ఉంటుందని, ఇతరులు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరుకావచ్చని, వారికి ఓటు హక్కు ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. కో – ఆప్షన్ సభ్యుల ఎన్నికతో పాటు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల సమావేశాలకు 50 శాతం కోరం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మొత్తం సభ్యుల సంఖ్య ఆధారంగా అవసరమైన కనీస హాజరును ముందుగానే నిర్ధారించుకోవాలన్నారు. కోరం లేని పక్షంలో నిబంధనల ప్రకారం సమావేశాన్ని వాయిదా వేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సమావేశంలో మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఒకరి కంటే ఎక్కువ మంది పోటీలో ఉంటే చేతులెత్తే విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించాలని, సమాన ఓట్లు వచ్చిన సందర్భంలో నిబంధనల ప్రకారం లాటరీ విధానాన్ని అనుసరించాలన్నారు. లాటరీ నిర్వహణలో సమాన పరిమాణం, ఒకే రంగు కలిగిన చీటీలను ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సమావేశ మందిరాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం 20 వ తేదీన జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ చైర్మన్ కు సంబంధించిన ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు ఉండాల్సిందే!

కర్నూలు కలెక్టరేట్, నవంబర్ 13 (తెలుగుప్రభ): రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ప్రభుత్వం గుర్తించిన 20 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఉండాల్సిందేనని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు కార్డుల్లో ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్, మాజీ సైనికుల పెన్షన్ పుస్తకం, వృద్ధాప్య, వితంతు పెన్షన్ పత్రాలు, ఫొటోతో కూడిన పట్టాదారు పాస్‌బుక్‌లు, రిజిస్టర్డ్ ఆస్తి పత్రాలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, పోస్టాఫీసులు, ఏపీసి ఓబీ, డీసీసీబీలు జారీ చేసిన ఫొటో పాస్‌బుక్‌లు, కిసాన్ పాస్ బుక్‌లు, బ్యాంకులు జారీ చేసిన ఫొటోతో కూడిన ఏటీఎం కార్డులు, ఫొటోతో కూడిన రేషన్ కార్డులు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద ఆర్జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ఫొటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువీకరణ పత్రాలు, ఫొటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన ఆయుధ లైసెన్సులు, సంబంధిత అధికారి జారీ చేసిన ఫొటోతో కూడిన దివ్యాంగ ధ్రువీకరణ పత్రం, బార్ కౌన్సిళ్లు జారీ చేసిన ఫొటోతో కూడిన సభ్యత్వ కార్డులు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేసిన ఫొటోతో కూడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభ, శాసనమండలి సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఎంపీలకు లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

InCred finance
INCRED FINANCIAL SERVICES LIMITED
ప్రాంతీయ చిరునామా: ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఇం.నెం. 6-3-1107 & 1108, 4వ అంతస్తు, బిజినెస్ అవర్ కాంప్లెక్స్, హెచ్‌ఎన్‌జిసి జిల్లింగ్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082. అధీకృత అధికారి - గణపురం నాగరాజు

అనుబంధం - IV-A (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనలను చూడుము)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదువుకోండే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును తెలియజేయునది ఏమనగా క్రింది తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టగా వాటిని ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా **13.04.2026** నాటికి భౌతికంగా స్వాధీనం చేసుకుని ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రావలసిన బకాయి మొత్తం తేది **12.06.2025** నాటి డిమాండ్ నోటీసు ప్రకారం **రూ. 29,09,910.38/-** (ఇరవై తొమ్మిది లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల పది రూపాయలు మరియు మూడు పైసలు మాత్రమే) మరియు రుణగ్రహీతలైన మెస్సర్స్ సురేష్ ప్యావ్ వర్క్స్ ప్రతినిధిగా ప్రొప్రయిటర్, దరఖాస్తుదారుగా శ్రీమతి విజయ లక్ష్మి సందం మరియు శ్రీ సందం శ్రీనివాసులు సహ-దరఖాస్తుదారు ల నుంచి ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు బకాయిను వసూలు చేసుకొనుటకు ఈ క్రింది తెల్పిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే** ప్రాతిపదికన **మంగళవారం 08 డిసెంబర్, 2026**న ఇ-వేలం ద్వారా అమ్మబడునని తెలియజేయడమైనది. **రిజర్వు ధర రూ. 30,72,208.50/-** (ముప్పై లక్షల డెబ్భై రెండు వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము (ఇఎండి) రూ. **3,07,220.85/-** (మూడు లక్షల ఏడు వేల రెండు వందల ఇరవై రూపాయలు ఎనభై పైసలు మాత్రమే) అస్తి కొనుగోలు కొరకు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీలు చేసిన వేలం వినతిని దాఖలు చేయుటకు ఆఖరు తేది **సోమవారం 07 డిసెంబర్, 2026**న సా. **6.00** గం.లలోగా. అస్తి తనిఖీ చేసుకోవలసిన **తేది 01 డిసెంబర్, 2026 నుండి 7 డిసెంబర్, 2026.** వేలం తేది ప్రదేశం: **మంగళవారం, 8 డిసెంబర్, 2026 మ. 3.00 గం.ల నుండి సా.6.00 గం.ల** వరకు **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఇం.నెం. 16-3-103, 2వ అంతస్తు, యూనిట్ -ది, రోడ్డు నెం.2, రామలింగాపురం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524003** వద్ద ఆన్‌లైన్ https://sarfaesi.auctiontiger.net ద్వారా నిర్వహించబడును.

తనఖా అస్తి వివరణ: అస్తి: ఆంధ్రప్రదేశ్- 524137, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు ఎస్‌ఆర్‌ఓ, కోవూరు మండలం, ఇనమడుగు గ్రామం మరియు గ్రామ పంచాయతీలోని సౌత్ స్ట్రీట్ వద్ద వార్డు నెం.8లో సర్వే నెం. 427/సి లో డి.నెం. 8-59-1 (అస్తి పన్ను రశీదు ప్రకారం), డోర్ నెం. 8-266 లో గల యావదాస్తి. విస్తీర్ణం సుమారు 51.70 అంకణములు లేదా 413.6 చ.గ.ల లేదా 345.87 చ.మీ.ల సైట్. అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 455.62 చ.అ.ల విస్తీర్ణంలో ఎసిసి షీట్ & 207.56 చ.అ.లలో గ్రౌండ్ ఫ్లోర్‌లో & 64.06 చ.అ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎసిసి షీట్ & 207.56 చ.అ.ల విస్తీర్ణంలో ఒకటవ అంతస్తులో ఎం.బి.ఏ. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొంతమేర దుగ్గలూరు నర్సయ్య సైట్, ఈ సైట్‌కు చెందిన దారి; దక్షిణం: రాజవీధితో పాటు ఈ సైట్ యొక్క ప్రహరీ గోడ, కొంతమేర కొల్లారెడ్డి సుజాతమ్మ సైట్, తూర్పు: 20 అ. రోడ్డు, పడమర: ఎస్.శ్రీనివాస్ రెడ్డి సైట్ కొంతమేర తో పాటు ఈ సైట్ ప్రహరీ గోడ & కొంతమేర బి. శ్రీనివాసులు సైట్ మరియు కొంతమేర పుత్తేటి సిద్దయ్య సైట్.

గమనిక: 1) సదరు వేలం అమ్మకం వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌తో ముగించబడును మరియు కేవలం వ్యాలిడ్ ఇమెయిల్ ఐడి ధృవీకరణ, ఫొటో ధృవీకరణ మరియు డిమాండ్ డ్రాఫ్ట్/ ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి ద్వారా ఇఎండి చెల్లించిన బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అర్హులు. **2)** ఔత్సాహిక బిడ్డర్లు వారి ఇఎండిను డిమాండ్ డ్రాఫ్ట్/ ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి ద్వారా ప్రయోజనకారి పేరు: **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, బ్యాంక్: ఐడిఎఫ్‌సి బ్యాంక్, ఖాతా నెం. 10004623507,** SARFAESI **వేలం, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: idfb0040101** ద్వారా దాఖలు చేయవలెను. **3)** ధరావత్తుతో పాటు ఆన్‌లైన్ బిడ్ దాఖలుకు ఆఖరు తేది **07-12-2026. 4)** అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం https://sarfaesi.auctiontiger.net లేదా ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://www.incred.com/Auction_Notices.html లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

ప్రదేశం: నెల్లూరు
తేది: 14.11.2026

సం/- అధీకృత అధికారి
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

రేషన్ కార్డు లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి

డిప్యూటీ తాసిల్దార్ రాఘవేంద్ర



మంత్రాలయం, నవంబర్ 13 (తెలుగుప్రభ): మంత్రాలయం మండలంలో ఇప్పటిదాకా 1205 మంది రేషన్ కార్డు లబ్ధిదారుల ఈ కేవైసీ చేయించుకోలేదని వెంటనే ఈకేవైసీ ఏర్పాటు చేయాలని రేషన్ డీలర్లకు డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర సూచించారు. మండల కేంద్రమైన మంత్రాలయం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ ప్రతి రేషన్ కార్డుదారుని దగ్గర వాళ్ళ ఆధార్ కార్డు కు లింక్ అయిన మొబైల్ నెంబర్ ను తీసుకొని వెబ్ పోర్టల్ నందు అప్డేట్ చేయాలన్నారు. మండలంలో మొత్తం ఇంకా ఈకేవైసీ చేయని కార్డుదారులు మొత్తం 1205 మంది వున్నారు. డీలర్లు తప్పనిసరిగ వీరందరికి ఈకేవైసీని ఓటీపీ ద్వారా కూడా చేయవచ్చన్నారు. డీలర్లందరూ పై రెండు అంశములను నవంబర్ 20వ తేది లోపు పూర్తి చేయాలన్నారు.

టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 కోట్ల విరాళం



తిరుమల, నవంబర్ 13 (తెలుగు ప్రభ): తిరుమల శ్రీవారి భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం నిర్వహిస్తున్న టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన భక్తుడు కొడాలి శ్రీకాంత్ రూ.10 కోట్ల భారీ విరాళం అందించారు. ఈ మేరకు శుక్రవారం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిని కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాత కొడాలి శ్రీకాంత్‌ను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలకు సచివాలయాలు తనిఖీ



కొలిమిగుండ్ల, నవంబర్ 13 (తెలుగుప్రభ) : కొలిమిగుండ్ల మండలంలో త్వరలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి సచివాలయాలను సందర్శించినట్లు కొలిమిగుండ్ల సీ ఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతమైన, పారదర్శకమైన,సజావుగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించడంలో భాగంగా కొలిమిగుండ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు కనకాద్రి పల్లె, తుమ్మలపెంట గ్రామ సచివాలయాలను శుక్రవారం సందర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్ బాబు తెలిపారు.

పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



తిరుపతి, నవంబర్ 13 (తెలుగుప్రభ): తిరుచానూరులో కొలువై ఉన్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను డిసెంబరు 6 నుంచి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టీటీడీ జేఈఓ డా.ఎ.శరత్ ఆదేశించారు. శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన సమగ్రంగా చర్చించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశేషమైన రథోత్సవానికి సంబంధించి అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జేఈఓ ఆదేశించారు. అమ్మవారి ఆభరణాలు, వాహనాలు, బంగారు రథాన్ని శుభ్రపరిచే పనులను నవంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. రథానికి సంబంధించిన చెక్క పనులు, పెయింటింగ్, చక్రాల ఫిట్‌నెస్ పరిశీలన తదితర పనులన్నింటినీ నవంబరు 20వ తేదీలోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. రథం సజావుగా కదిలేలా సాంకేతికంగా అన్ని పరీక్షలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఊరేగింపులో 60 కళాబృందాలు

డిసెంబరు 14న నిర్వహించనున్న పంచమి తీర్థం సందర్భంగా తిరుమల నుంచి ప్రారంభమయ్యే పడి ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జేఈఓ సూచించారు. ఈ ఊరేగింపులో సుమారు 60 కళాబృందాలు పాల్గొననున్నందున భక్తులకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఊరేగింపు నిర్వహణపై ముందస్తు అవగాహన కోసం కోమలమ్మ సత్రం నుంచి ట్రయల్ రన్ చేపట్టాలని సూచించారు. అలిపిరి నుంచి తిరుచానూరు అమ్మవారి ఆల యం వరకు రహదారుల మరమ్మతులను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలన్నారు. ఊరేగింపు మార్గంలో మామిడి తోరణాలు, అరటి చెట్లు, పందిళ్లు, ఫ్లెక్సీలు, బ్యాన్లర్లతో పండుగ వాతావరణం కల్పించాలని ఆదేశించారు. మార్గమధ్యంలో భక్తులకు అవసరమైన సూచనలు, సమాచారాన్ని అందించేందుకు అనౌన్స్‌మెంట్, బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సీఈ మనోహరం, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మల్లికార్జున ప్రసాద్, వీజీవో గిరిధర, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, గోశాల డైరెక్టర్ డా. శివకుమార్, పాల్గొన్నారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: నెం.76-8-10/1,ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

1) **దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1. మహేశ్వరి టిఫిన్ సెంటర్,** డి.నెం.10-11-383, దొడ్డాపురం, స్ట్రీట్ తిరుపతి టౌన్ తిరుపతి తిరుపతి -517501 ఆంధ్రప్రదేశ్, **2. నాగేశ్వెట్టి వాణి** డి.నెం:10-11-383, జగన్నాధ పురం, రెవెన్యూ వార్డ్ నం .10, తిరుపతి ఆంధ్రప్రదేశ్- 517501 **3.** నాగేశ్వెట్టి నాగరాజు, డోర్ నం:10-11-383, దొడ్డాపురం, స్ట్రీట్ తిరుపతి, తిరుపతి గ్రామం, తిరుపతి, ఆంధ్ర ప్రదేశ్ - 517501 **రుణఖాతా నెం. 39077170,** బకాయి మొత్తం: **13.11.2026** నాటికి **రూ. 53,18,750/-** (యాభై మూడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు, అస్తిపై ఏవైనా భారాలు ఉంటే వాటి వివరాలు:- ఏమీ లేవు
స్థిరాస్తి వివరాలు:
సెక్యూరిటీల షెడ్యూల్ 1: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం-29, తిరుపతి గ్రామ ఖాతాలు, ముత్యాలరెడ్డిపల్లి పంచాయతీ, తిరుపతి పట్టణం మరియు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ వార్డు, జగన్నాధపురం నివాస ప్రాంతంలో గల డోర్ నెం. 10-11-383 సందు, టివిస్.నెం. 3186, అసెస్‌మెంట్ నెం. 1012027851 పరిధిలో ఉన్న జి+2 అంతస్తుల ఆర్.సి.సి. పైకప్పు గల భవనంతో సహా దానికి సంబంధించిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు:- **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** గుండ్లు ఇల్లు, **తూర్పు:** తులసమ్మ భర్త సి.వెంకటకృష్ణయ్య ఇల్లు, **పడమర:** ఆదికేశవులు ఇల్లు.

రిజర్వు ధర	ఐయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	ఐయానా ఆఖరి తేది & సమయం
రూ.37,70,991 /-	రూ.3,77,099 /-	రూ.1,00,000/-	28-11-2026 ఉ.11.00 గం. నుండి మ.12 గం.ల వరకు	27-11-2026 సా.6.00 గం.ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
(1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 నిముల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది. **(2)** ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయవలెను. బయానాను రిజర్వు ధరలో 10% పాటుదారు పైన తెలిపిన **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన ఆర్‌టి/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటుదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటుదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ దాక్యుమెంట్ల కాపీలను బిడ్డు దాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. అసగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిో బిడ్డు తిరస్కరించబడుతుంది. అసబంధము-II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కలించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, ఆన్‌లైన్ ఇంటరెస్ట్ బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు **మెస్సర్స్ ని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, **ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్